క్లుప్తంగా

'దివీస్' సేవలు అభినందనీయం



గోకారం చెరువు కాల్వలో పూడిక తీయిస్తున్న దివీస్ బృందం

వలిగొండ : దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు రైతులు అన్నారు. సోమవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో మండలంలోని గోకారం చెరువు నుంచి జాలుకాల్వ చెరువు వరకు ఉన్న కాల్వ పూడిక తీత పనులు చేపట్టారు. కార్యక్రమంలో వల్లూరి వెంకట్‌రాజు, అంకంరావు, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అపర్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా రంగయ్య



నియామక పత్రాన్ని అందిస్తున్న సంజీవరెడ్డి

మోటకొండూర్: కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా తండ పాండురంగయ్య గౌడ్ ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఝెల్లంల సంజీవరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతుల నవీన్ రెడ్డి, భూమండ్ల అశోక్, వంగపల్లి అశోక్, శీల బాలకృష్ణ, భూమండ్ల శ్రీనివాస్, భువనగిరి నర్సింగ్, పసల ప్రదీప్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ.సిరాజ్ సోమవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అదేవిధంగా కుంట్లగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు వెల్ల సత్యనారాయణరెడ్డి, నర్సిరెడ్డి, నవీన్‌రెడ్డి, బండమీది శేఖర్‌తో పాటు పలువురు సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

బీజేపీ గెలుపును ఆపలేరు

ఆత్మకూరు(ఎం) : బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. ఈ సందర్భంగా కొరటికల్ గ్రామానికి చెందిన శివరాత్రి మహేష్‌ను పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియమించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, నాతి భిక్షపతి, బండారు సత్యనారాయణ, బండి ఉప్పలయ్య, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక..

రామన్నపేట : మండలంలోని ఎన్నారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సోమవారం బీజేపీ అభ్యర్థి నకిరేకంటి మొగులయ్య సమక్షంలో ఆ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మేడి స్వామి, కక్కిరేణి లక్ష్మణ్, లతీఫ్, దేశపాక సైదులు, మేడి నరేష్, మహేష్, వీరయ్య, యాదయ్య, నవీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ఆదరించాలి

మోటకొండూర్: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి, సిరబోయిన మల్లేష్‌యాదవ్, జంపాల నాగచందర్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

వలిగొండ : బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగ స్వామి సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, గారిసే రవి, పాశం సతి రెడ్డి, బొల్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య, బరిని నర్సింహ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సర్పంచ్ గడ్డం బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు అచ్చయ్యగౌడ్, కాటేపల్లి గోపాల్‌రెడ్డిలు సోమవారం కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : పట్టణానికి చెందిన షేక్ బడేసాబ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. అతడితో పాటు పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.లక్ష 10వేలను జమ చేసి మృతుడి కుమారులు ఆయాన్, అర్హాన్‌ల పేరిట పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ చేసి సోమవారం సంబంధిత బాండ్ పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. అందించిన వారిలో బూర పాండు, చిందం అశోక్, రఘుమారెడ్డి, కరుణాకర్, రాంప్రసాద్, రామకృష్ణ, పృథ్వీరాజ్, కిశోర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : జలాల్‌పురంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ఈసారి ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ భువనగిరి అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జలాల్‌పురం, రేవనపల్లి, గౌస్‌కొండ, రాంలింగంపల్లి, శివారెడ్డిగూడెం, దంతూర్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి రెండుసార్లు అధికారం ఇచ్చినా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. కేవలం సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించి ఇదే అభివృద్ధి అని చెప్పుకుంటున్నారని అన్నారు. మూసీ ప్రక్షాళన చేయడంలో విఫలమయ్యారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేసి అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. ప్రజలంతా కాంగ్రెస్‌ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగా ఆయా గ్రామాల్లో మహిళలు కుంభంకు స్వాగతం పలికి తిలకం దిద్దారు. అదే విధంగా ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, కిసాన్ సెల్



వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, కోర్‌కమిటీ నాయకులు భూపాల్‌రెడ్డి, మన్నె వెంకట్‌రెడ్డి, బోదాసు శ్రీను, పాలకూర్ల ఆగయ్య, నక్క శ్రీనివాస్‌రెడ్డి, పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, బోదాసు ఈదయ్య, లింగాల నర్సింహ, కాసుల నరేశ్, మర్రి పాండురెడ్డి, గోరుకంటి రవీందర్, రావుల అనిల్, సురేందర్‌రెడ్డి, సంతోష్, శేఖర్‌రెడ్డి, వరికుప్పల బాలకృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోపాష్టమి వేడుకలు



రాజాపేట : పూజలు చేస్తున్న మహిళలు

రాజాపేట : మండలంలోని రఘునాథపురంలో గల శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్ సభ్యులు, వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సాయికిరణ్ చార్యులు, శ్రీ యాదగిరిచార్యులు గోపాష్టమి విశిష్టతను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్‌కుమార్, ఆలయ వైస్‌చైర్మన్ రాచకొండ స్వామి, కమిటీ సభ్యులు బొడ్డుల వెంకటేశం, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, విశ్వహిందూ పరిషత్, బూరెల శ్రీనివాస్, లోక శ్రీనివాస్, నరహరి, మహిళలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో మార్కండేయస్వామి దేవాలయంలో సోమవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గోవును పసుపు, కుంకుమతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వీరధర్మ పీఠాధిపతి వీరధర్మజ స్వామి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రసంగాన్ని వినిపించారు. గకార్యక్రమంలో అఖిలభారత గోరక్ష ప్రముఖ్ బాలకృష్ణ, బీసీ సంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యనారాయణ, తోట భానుప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రఘునందన్, జిల్లా గో ప్రముఖ్ బల్ల దుర్వాసులు, బడుగు మహేశ్, తుకారాం, బాలరాజు,రాజారమేశ్ పాల్గొన్నారు.

జలాల్‌పురంలో కార్తీక వన భోజనాలు



భూదాన్‌పోచంపల్లి : వన భోజనాలు చేస్తున్న కర్ణ భక్త బసవేశ్వర మైత్రి సేవ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురంలోని ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో శ్రీ కర్ణ భక్త బసవేశ్వర మైత్రిసేవ ఆధ్వర్యంలో సోమవారం కార్తీకమాస వన భోజనాలను నిర్వహించారు. ఉసిరిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుండు మధు, దేవరాయ కుమార్, రుద్ర చెన్నకేశవులు, భాస్కర్, మైత్రి సేవ అధ్యక్షుడు కలా సుబ్బారావు, ఉపాధ్యక్షుడు నాగులు, మణికంఠ, శ్రీనివాసరావు, కాసాది వీరగణేశ్, గుడిమెట్ల మల్లికార్జునరావు, వెంకటేశ్, వాసా సుబ్రహ్మణ్యం, కోటేశ్వర్‌రావు, హేమంత్, అందె రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి



బొమ్మలరామారం : ప్రచారంలో మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు, బీర్ల అయిలయ్య



ఓటు అభ్యర్థిస్తున్న బీర్ల అయిలయ్య

- మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం : ఈ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్యలతో కలసి సోమవారం మండలంలోని రామలింగంపల్లి, ఖాజీపేట్, యావపూర్,జలాల్‌పూర్, బండకాడిపల్లి, తూంకుంట, రంగాపూర్, ప్యారారం, గద్దరాళ్ల తండాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభంజనంలో బీఆర్‌ఎస్ చిరునామా గల్లంతవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందని మార్పుతో మంచి జరుగుతుందన్నారు. మోసం చేసి రాజ్యాంగ అధికారం చేపట్టిన కేసీఆర్ బూటకపు మాటలతో ప్రజలను నిండా ముంచుతున్నాడన్నారు. దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరీ లేదని, నిరుద్యోగుల ఊసురు తగిలి బీఆర్‌ఎస్ కాలగర్భంలో కలిసిపోతుందన్నారు. కేసీఆర్ చేపట్టిన బీసీ బంధు, గృహ లక్ష్మీ పథకాలు ఊరికో కోడి, ఇంటికో ఈక అన్నట్లు మారయన్నారు. బంగారు తెలంగాణ చేస్తానన్నా కేసీఆర్ తన కుటుంబాన్ని మాత్రమే బంగారు మయంగా మార్చుకున్నాడన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఎవరు అడ్డుకోలేరన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో ఆలేరులో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. పెద్ద పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ రెడ్డబోయిన లక్ష్మీనర్సయ్య 40 మంది అనుచరులతో, జలాల్‌పూర్ మాజీ సర్పంచ్ ఎల్లయ్య, కురుమ బీరప్పలు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, పడమటి పావని, మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, మోకు మధు సూదన్ రెడ్డి, ఎంపీటీసీ ఏర్వ హేమంత్ రెడ్డి, రామిడి జంగారెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు ధనావత్ సునీత, జేఏసీ కన్వీనర్ రాజమల్లా రెడ్డి,నాయకులు తిరుమల కవితా వెంకటేష్‌గౌడ్, యంజాల కళ, రాంపల్లి మహేష్‌గౌడ్, ముద్దం శ్రీకాంత్ రెడ్డి, మర్రి క్రిష్ణారెడ్డి, భగవంత రెడ్డి, రాంపల్లి మహేష్ గౌడ్, జూపల్లి లింగం,ఆగం రెడ్డి, యావపూర్ రాజు నాయక్, మాందాల రామస్వామి, రాజేష్ పైలెట్, శ్రీహరి నాయక్, బోగ కల్పనా వెంకటేష్, ఈశ్వర్,శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, తత్తరి గిరి బుడుమ సురేష్, ప్రేమ్ రెడ్డి, మల్లేష్, శ్రీశైలం, రమేష్, రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో మరోసారి గులాబీ జెండా ఎగురవేస్తాం

- ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత



యాదగిరిగుట్ట రూరల్ : ఓటర్లకు అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరులో మరోసారి గులాబీ జెండా ఎగురవేస్తామని ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత అన్నారు. సోమవారం మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరిగిందన్నారు. కేసీఆర్ పాలనతో సబ్బండ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. 50ఏళ్లు పాలించిన కాంగ్రెస్‌తో తెలంగాణకు ఒరిగిందేమి లేదన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాలకు వారంటీ, గ్యారంటీలు లేవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, కరెంటు కష్టాలు తప్పవన్నారు. బీఆర్‌ఎస్ హయాంలోనే ఆలేరులో అభివృద్ధి జరిగిందన్నారు. అధికారంలోకి రాగానే, మహిళలకు సౌభాగ్యలక్ష్మీ పథకం ద్వారా రూ.3000 అందిస్తుందన్నారు. సిలిండర్ రూ.400కే అందజేస్తామన్నారు. ప్రజలు బీఆర్‌ఎస్‌ను విశ్వసిస్తున్నారని.. మూడోసారి గులాబీ జెండాను ఎగరవేస్తామన్నారు. మరోసారి అవకాశం ఇచ్చి కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, కల్లూరి రాంచంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు వంటేరు సురేష్ రెడ్డి, సర్పంచ్ వంటేరు సువర్ణ, ఉపసర్పంచ్ వాకిటి అమృత, నాయకులు ఇంద్రసేనారెడ్డి, గుణగంటి బాబురావు, బాల సిద్దులు, అన్వర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త బండి నరేష్ సోమవారం స్థానిక శివాలయంలో ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలవాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు డీసీసీబీ మాజీ డైరెక్టర్ రాజీనామా

చౌటుప్పల్ : డీసీసీబీ మాజీ డైరెక్టర్, నేలపట్ల చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ పిల్లలమర్రి శ్రీనివాస్ సోమవారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో ఎంతో నిబద్ధతతో పనిచేసినప్పటికీ సరైన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. కేవలం అగ్రకుల నాయకులకు మాత్రమే నామినేటెడ్ పదవులు ఇస్తూ బీసీ కులాల నేతలను చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ సన్నిధిలో అధిష్టానం తనకు ఇచ్చిన హామీలు నీటిమూటలుగా మిగిలాయని, అవి నెరవేరకపోవడంతో మనస్థాపంతో బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



గుండాల : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్

- బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్

గుండాల : బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని అనంతారం, బూర్జుబావి, సుద్దాల, బ్రాహ్మణపల్లి, రామారం, మాసాన్‌పల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆలేరులో ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గెలిచిన ఎమ్మెల్యే దోచుకోవడం, దాచుకోవడం తప్పా ప్రజలకు చేసిందేమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్య, స్థానిక ఎమ్మెల్యే నాణేనికి ఉండే బొమ్మ, బొరుసులాంటి వారన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, దాసరి మల్లేషం, మరాటి బీరప్ప, గంగాపురం రమేష్, మచ్చ వివాకర్‌రెడ్డి, రుద్రయ్య, బాలయ్య, మధన్‌మోహన్‌రెడ్డి, నర్సింహ్మ, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తుర్కపల్లి : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్

ఆలేరులో బీజేపీ గెలుపు ఖాయం

తుర్కపల్లి : ఆలేరు నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని బద్దుతండాలో వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తంగలో తొక్కి ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చలగాటమాడుతున్న కేసీఆర్‌ను గద్దె దింపాలన్నారు. ప్రతి ఊరు, ప్రతి పల్లెలో నేడు బీజేపీకి బ్రహ్మరథం పడుతూ పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బన్సీలాల్, హనుమంతు, గణేశ్‌నాయక్, మోహన్ నాయక్, సుమన్‌నాయక్‌తో పాటు 30మంది ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, యాట పెంటయ్య, ఆకుల రమేశ్, మేకల శ్రీనివాస్, రమేశ్‌నాయక్, చాంద్‌పాషా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే మూసీని పక్షాళన చేయిస్తా

- బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న గూడూరు నారాయణ రెడ్డి



ఓటు అభ్యర్థిస్తున్న గూడూరు నారాయణ రెడ్డి

భువనగిరి రూరల్ : ఎమ్మెల్యేగా గెలిపిస్తే మూసీని పక్షాళన చేయిస్తానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి మండలంలోని తుక్కాపురం, గౌస్ నగర్, వీరవెల్లి, ముస్త్యాలపల్లి, చీమలకొండూరు, చందుపట్ల, పెంచికల్ పహాడ్, రామచంద్రాపురం, కేసారం, బాలంపల్లి, కూనూర్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.3100, పేదలకు రూ.10 లక్షల కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందన్నారు. మహిళలకు ఒక శాతానికి వడ్డీ రుణాలు ఇస్తుందన్నారు. బీసీని ముఖ్యమంత్రిని చేస్తుందన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ, అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్లను కట్టిస్తామన్నారు. ఐదేళ్లలో లక్ష కోట్లతో బీసీ అభివృద్ధి పథకం, మహిళా రైతు కార్పొరేషన్ ఏర్పాటు, ఉచితంగా 4 గ్యాస్ సిలిండర్లు ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ, ధరణి స్థానంలో మీ భూమి యాప్ ఏర్పాటు చేస్తుందన్నారు. మూసీ ప్రక్షాళన చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రుద్రవెల్లి, సంగెం, ఇంద్రియాల బ్రిడ్జి లను కట్టిస్తానని, వలిగొండ మండలాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకొచ్చి వలిగొండను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. గూడూరు నారాయణ రెడ్డి ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోనీ ప్రతి మండలానికి రెండు బస్సులను ఉచితంగా అందించి రవాణా సౌకర్యాన్ని మెరుగు పరుస్తానని హామీ ఇచ్చారు. సొంత నిధులతో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానన్నారు. తెలంగాణలో అధికార మార్పు కోసం బీజేపీని బలపర్చాలన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, నల్లమా స శేఖర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వాల్దాస్ రాజు కాలభైరవ, ఆంజనేయులు గౌడ్, నందు చారి, స్వామి, పాండు, రవీందర్ రెడ్డి, అశోక్, రాజు గౌడ్, మధుసూదన్ రెడ్డి, పాండు, సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థిని గెలిపించాలి

వలిగొండ : వచ్చే ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి కొండమడుగు నర్సింహను గెలిపించాలని, గెలిపిస్తే రాష్ట్రంలో పేదలకు ఉచితంగా అందించే వైద్య సేవలను మెరుగుపరుస్తామని ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. సోమవారం మండలంలోని గోపరాజుపల్లి, వెంకటాపురం, వెల్వర్తి, సుంకిశాల, వేములకొండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నర్సింహ గెలిచిన వెంటనే వేములకొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50పడకల ఆసుపత్రిగా మార్చి 24గంటల వైద్య సౌకర్యం అందిస్తామన్నారు. కార్యక్రమంలో పైళ్ల ఆశయ్య, మాటూరి బాలరాజు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, బొల్లు యాదగిరి, గడ్డం వెంకటేశం, గుండు వెంకటనర్సు, కల్కూరి రామచంద్రర్, తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

బొమ్మలరామారం: బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పీఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం అన్నారు. సోమవారం మండలంలోని గోవింద్‌తండాలో నిర్వహించిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుస్థిర పాలన అందించే కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కట్టాలని కోరారు. తెలంగా ణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పార్టీ జిల్లా ప్రధా న కార్యదర్శి పాండు నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్, కార్యవర్గ సభ్యులు ఝాన్సీ, రామ్‌చందర్, ఎస్‌కే ఆదాం, భానుప్రసాద్, వరుణ్, సుజాత, మీనా, వైశాలీబాయ్, రేణుక బాయ్, రవీందర్‌నాయక్, అనిల్‌నాయక్, మోతీరామ్‌నాయక్, రాజేష్‌నాయక్ పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు, కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల్లో వికలాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పలువురు దివ్యాంగులు, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ చిత్రపటాకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, జిల్లా కోఆర్డినేటర్ సేవాదళ్ షేక్ వాజిద్, వికలాంగుల భువనగిరి పట్టణ అధ్యక్షుడు వల్లాల శేఖర్, కాంగ్రెస్ నాయకులు ఎరుపుల సత్యనారాయణ, వర్రీ నరసింహ,జనగాం ఉపేందర్, కోడదల నరేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం



భూదాన్‌పోచంపల్లి : ముక్తాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పైళ్ల మన్వితరెడ్డి, నాయకులు



బీబీనగర్ : దివ్యాంగుడికి కరపత్రం ఇస్తున్న పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కుమార్తె పైళ్ల మన్వితరెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, ఇంచార్జ్ తడక రమేష్, కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణురెడ్డి, కొంగరి కృష్ణ, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ చంద్రంయాదవ్, బాలచంద్రంగౌడ్, గునిగంటి మల్లేశ్, కె. రోషన్, నక్క రాజిరెడ్డి, రాజమల్లేశ్, చింతకింది కిరణ్, గుండు రాజేశ్వరీ పాల్గొన్నారు.

బీబీనగర్: ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టాలను తీర్చుతున్న పైళ్ల శేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి పైళ్ల వనితారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణపల్లి, చిన్నరావులపల్లి గ్రామాల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉంటూ ప్రజలతో మమేకమై వారి శ్రేయస్సుకు పాటు పడుతున్న శేఖర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల మహిళా నాయకులు గాదె కవితారెడ్డి, పిట్టల శ్యామల, నాయకులు దేవేందర్‌రెడ్డి, దేవదాసు, శ్రీనివాస్, చంద్రయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు అభివృద్ధే లక్ష్యం

చౌటుప్పల్ : మునుగోడు అభివృద్దే తన లక్ష్యం మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంత డబ్బులు ఖర్చు చేసి 2012లో చిపిలాయిపల్లి కాలువను తవ్వించానన్నారు. రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలనకు చరమగీతం పాడాల్సిందేనన్నారు. దండుమల్కాపురం గ్రామంలో పేదలకు పంపిణీ చేసిన భూములను మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు కలిసి దొంగ పత్రాలతో కాజేసే ప్రయత్నం చేశారన్నారు. ఆ భూములను క్రమబద్దీకరించలేదన్న కారణంతో కలెక్టర్‌ను బదిలీ చేశారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఓడించి కేసీఆర్‌కు తగిన బుద్ధి చెపాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదల్లో సంతోషం వస్తుందన్నారు. అందు కోసమే తాను అవినీతి బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నానన్నారు. తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, నాయకులు పబ్బు రాజుగౌడ్, చిట్టంపల్లి శ్రీనివాస్, జెల్ల ఈశ్వరమ్మ, బద్దం కొండల్‌రెడ్డి, బక్క స్వప్న, గుడ్డేటి యాదయ్య, సుర్గు రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.